తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం,15. 04. 2024
పేజీలు : 08
Follow :







# అంబేద్కర్‌కు ఘన నివాళి

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కరీంనగర్లోని కోర్టు చౌరస్తా వద్ద ఉన్న ఆమహానీయుడి విగ్రహానికి ఆదివారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డీఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవో కె.మహేశ్వర్, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ నతానియల్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నాగార్జున, డీఆర్డీఓ శ్రీధర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, కరీంనగర్ అర్బన్, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి తహసీల్దార్లు ఎం.రమేశ్, నవీన్ కుమార్, రాజేశ్, టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి, సంగెం లక్ష్మణరావు, వివిధ శాఖల అధికారులు, దళిత సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు. కోర్టు చౌరస్తాలోని విగ్రహానికి టీఎన్జీవో జిల్లా నాయకులు పూలమాల వేసి నివాళులర్పించార్ను జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారం శ్రీనివాసరెడ్డి, సంఘ్యం లక్ష్మణరావు, కేంద్ర సంఘ ఉపాధ్యక్షులు నాగుల నరసింహస్వామి, కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు రాజేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు సర్దార్ హరిమేందర్ సింగ్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి, రవీందర్ శైలజ, సత్యనారాయణ ఈశ్వర్ ప్రసాద్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.నగరంలోని కోర్టు చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరి శంకర్,పలువురు కార్పొరేటర్లు, నాయకులు నివాళులు అర్పించారుపార్టీ నగర యూత్ అధ్యక్షుడు కుల్దీప్ వర్మ , బిఆర్ఎస్ పార్టీ 55 వ డివిజన్ అధ్యక్షుడు చేతి చంద్రశేఖర్ , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

– కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి)

# అంబేద్కర్‌ను అడుగడుగునా అవమానించింది కాంగ్రెస్సే..

**భారతరత్న ఇవ్వకుండా, చట్టసభల్లో అడుగుపెట్టకుండా కుట్ర చేసి ఓడించింది**

వెలుగులు పూయించిన



- మళ్లీ నిరసన పేరుతో కాంగ్రెస్ నేతల దీక్ష ఎన్నికల స్టంట్
- 10 ఏళ్ల మోదీ పాలనపై జనమే తీర్పు ఇవ్వబోతున్నారు.
- అంబేద్కర్ ఆశయాలను, ఆకాంక్షలను అమలు చేస్తున్న పార్టీ బీజేపీయే.
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** నరేంద్రమోదీ పదేళ్ల పాలనపై ప్రజలే తీర్పుఇవ్వబోతున్నారు. మళ్లీ నిరసనల పేరుతో కాంగ్రెస్ నేతలు చేస్తున్న దీక్షలు ఎన్నికల స్టంట్ అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ విమర్శించారు. నరేంద్రమోదీ పాలనను విమర్శిస్తున్నకాంగ్రెస్ నేతలు మళ్లీ కేంద్రంలో మోదీయే అధికారంలోకి వస్తే పదవులకు రాజీనామా చేసి తప్పుకుంటారా? అని సవాల్ విసిరారు. అంబేద్కర్ జయంతి నాడు కాంగ్రెస్ నేతలు ఎన్నడూ లేనంతగా ఆయనపై ప్రేమను ఒలకబోస్తున్నారని పేర్కొన్నారు. నెహ్రూ అశాస్త్రీయ విధానాలను ప్రశ్నించారనే అక్కసుతో కుట్రలు చేసి అంబేద్కర్ ను రెండు సార్లు ఓడించి చట్టసభల్లోకి రాకుండా చేసిన కాంగ్రెస్ పార్టీ తీరును చూస్తుంటే కత్తితో పొడిచి చంపి ఆ తరువాత సంతాపం తెలిపినట్లుందని ఎద్దేవా చేశారు. అంబేద్కర్ ఆశయాలను తూ.చ తప్పకుండా అమలు చేస్తున్న ఏకైక పార్టీ నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని బీజేపీ మాత్రమేనని తెలిపారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం రోజు కరీంనగర్‌లో ఆయన విగ్రహానికి, అనంతరం ఎంపీ కార్యాలయంలో చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ పేరు వింటేనే నా కళ్లల్లో కాంతులు నిండుతయ్ ఎందుకంటే అణగారిన వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు పూయించిన మహనీయుడు అంబేద్కర్, అంటరానితనాన్ని కూకటివేళ్లతో పెకలించేందుకు తన జీవిత సర్వస్వాన్ని ధారపోసిన మేధావి అని భారత ప్రజాస్వామ్యానికే పెద్దన్న ఆయన ప్రపంచ దేశాలకే అతిపెద్ద ప్రజాస్వామ్య పుట్టిల్లుగా భారత్ నిలిచిందంటే అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణం అని ఇయాళ ఆ మహానుభావుడి జయంతి సాక్షాత్తు ప్రపంచ దేశాలకే పెద్దన్నగా ఉన్న ఐక్యరాజ్యసమితి యే అంబేద్కర్ ను అణగారినవర్గాల ఆత్మగౌరవ సూచిక అని కొనియాడిందంటే అంబేద్కర్ ఎంత గొప్పవాడో అర్థం చేసుకోవాలని అంత గొప్ప ఆ మహనీయుడి జయంతి అంటే మనందరికీ పండుగ రోజు అన్నారు. మొదటిరోజు పీఎంగా ప్రమాణ స్వీకారం చేసి పార్లమెంట్ లో అడుగుపెట్టిన రోజే అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలే బీజేపీ విధానమని చెప్పిన ఏకైక ప్రధాని మోదీ మాత్రమే అని భారత స్వాతంత్ర్య తొలినాళ్లలో శ్యామాప్రసాద్ ముఖర్జీ,

మిగతా 2లో..



# అంబేద్కర్ ఆశయ సాధనకు కాంగ్రెస్ పనిచేస్తుంది


**అంబేడ్కర్ భవన నిర్మాణాన్ని సంవత్సరంలో పూర్తి చేస్తా..**

**రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్, రాజ్‌ఠాకూర్.**

**జాతీయస్థాయిలో ఎస్సీ కమిషన్ సభ్యునిగా అవకాశం : వడ్డేపల్లి రామచందర్**

**గోదావరిఖని(జనంసాక్షి) :** దళిత వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేస్తుందని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు,దళితులను అణిచివేతకు, గురిచేసిన అగ్రవర్ణాల పార్టీలకు ప్రజలు దళితులు చరమగీతం పాడారని అన్నారు, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్, ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమీపంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంకు రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్‌తో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్

మిగతా 2లో..





## దీక్షకు మద్దతు తెలిపిన ఉద్యమకారుల ఫోరం మండలాధ్యక్షుడు అంకుస్

**శంకరపట్నం (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చేపట్టిన దీక్షకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మద్దతు తెలిపినట్లు మండలాధ్యక్షుడు దేవునూర్ అంకుస్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా అంకుస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ కరీంనగర్ పట్టణంలో చేపట్టిన నిరసన దీక్షకు తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం మద్దతు తెలిపినట్లు పేర్కొన్నారు. దీక్షకు మానకొండూరు నియోజకవర్గం లోని శంకరపట్నం మండలం నుండి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో వాహనాలు బయలుదేరి వెళ్లి పొన్నం ప్రభాకర్ గౌడ్ చేపట్టిన దీక్షలో పాల్గొని దీక్షకు మద్దతు తెలిపినట్లు వెల్లడించారు ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు పాల్గొన్నట్లు తెలిపారు.

## చిన్నారులకు గ్రాడ్యుయేషన్ పత్రాల పంపిణీ




**ఆర్మూర్,ఏప్రిల్ 14 (జనంసాక్షి):**
ప్రాథమిక విద్య విద్యార్థులకు చాలా కీలకమైనదని, విద్యార్థులకు అవగహాన కల్పించడానికై అన్ని రకాలుగా సమాచారం అందించాలని తద్వారా వారికి విషయాల సులభంగా అర్థమవుతాయని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక విద్యానగర్లోని అల్ఫోర్స్ లిటిల్ నేషనల్ స్కూల్ యుకెజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే పేరుతో నిర్వహింపబడిన ప్రశంస పత్రాల పంపిణీకి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు.పాఠశాలలో విద్యర్థులకు ప్రాథమికంగా పరీక్షను నిర్వహించి ప్రతిభ ఆధారంగా పత్రాలను ప్రదానం చేయడం జరుగుతుందని చెప్పారు.వేడుకల సందర్భంగా విద్యార్థులు ఆలపించిన రైమ్స్, స్టోరీస్, పజల్స్ మరియు వివిధ ఫన్నీ గేమ్స్ కార్యక్రమానికి వన్నె తెచ్చాయి. పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్తదాతకు మహానంది పురస్కారం

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 14, (జనంసాక్షి):**
ఒకటి కాదు రెండు కాదు 48 సార్లు రక్తదానం చేసిన వ్యక్తికి ఉగాది వేడుక సందర్భంగా మహానంది పురస్కారం లభించింది. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన వంగ గిరిధర్ రెడ్డికి హైదరాబాదులో ఆదివారం తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో త్యాగరాయ గాన సభలో జాతీయ అవార్డు మహానంది పురస్కారాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రహాసన్, తెలంగాణ సమాచార శాఖ సంయుక్త సంచాలకులు వెంకటరమణ, దైవాజ్ఞ శర్మ చేతుల మీదుగా అందుకున్నారు. వంగ గిరిధర్ రెడ్డి గత కొన్నేళ్లుగా రక్తదానం చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలిచాడు. 44 సార్లు చిరంజీవి బ్లడ్ బ్యాంకులో, షిర్డిలో రెండుసార్లు తాను రక్తదానం చేయగా గతంలో చిరంజీవి బ్లడ్ బ్యాంకు డిప్యూటీ ఐ కమిషనర్ చేతుల మీదుగా హెల్త్ కార్డును, మెమొంటోను అందుకున్నారు. అవార్డు వేడుకలో




తెలుగు వెలుగు సాహితీ వేదిక చైర్మన్ పోలోజు రాజకుమార్, అంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి, రాష్ట్ర అధ్యక్షులు తుమ్మనపల్లి పూర్ణచంద్రాచార్యులు, జాతీయ అధ్యక్షులు రంగిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత గిరిధర్ రెడ్డిని ఎల్లారెడ్డిపేట మండల ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## అంబేడ్కర్ ఆశయ సాధనకు కాంగ్రెస్ పనిచేస్తుంది

కమిషనర్ శ్రీకాంత్ కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సంవత్సరాల తరబడి దళితుల అణిచివేతకు ప్రయత్నించిన అనేక అగ్రవర్ణ పార్టీల నాయకులకు ప్రజలు తగిన రీతిలో జవాబు చెప్పారన్నారు కాంగ్రెస్ పార్టీ ఆనాడు బాబాసాహెబ్ అంబేద్కర్కు తగిన గౌరవం ఇవ్వడం మూలంగానే రాజ్యాంగ రచన చేసి భారతదేశానికి దిశ నిర్దేశం చేశారని వెల్లడించారు, బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే భారతదేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందన్నారు. నేడు అనేక రాజకీయ పార్టీలు దళితులను అణిచివేసేందుకు ప్రయత్నించాయని అవమానాలకు గురిచేశాయని గుర్తు చేశారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల సంక్షేమం కోసం కృత నిత్యంతో పని చేస్తుందన్నారు, దళిత వర్గాల అభ్యున్నతి కోసం గోదావరిఖని ప్రాంతంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి భూమి రావడంలో తన పాత్ర ఉందని అన్నారు, సంవత్సర కాలంలో అంబేద్కర్ భవన నిర్మాణం పూర్తి చేసేందుకు తన వంతుగా సహకరిస్తానని వెల్లడించారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్ అధ్యక్షతన జరిగిన సభలో నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చందర్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్, చైర్మన్ శ్రీ నాతరి రాయమల్లు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి,కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు,మైస రాజేష్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, కార్పొరేటర్లు కలవల శిరీష సంజీవ్, మహంకాళి స్వామి, బొంతల రాజేష్, ముస్తఫా, కొలిపాక సుజాత, సీనియర్ హైకోర్టు అడ్వకేట్, గొర్రె రమేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, మాలెం మధు, బొమ్మక రాజేష్ నేషనల్, ఎస్సీ కమిషన్ సభ్యులువడ్డేపల్లి రామ్ చందర్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు,

**అంబేద్కర్ రాజ్యాంగం ద్వారానే నాకు ఎస్సీ కమిషన్ సభ్యుని అవకాశం వచ్చింది..**

భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే తనకు జాతీయ స్థాయిలో ఎస్సీ కమిషన్ సభ్యునిగా చేసే అవకాశం వచ్చిందని నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్ చందర్,అన్నారు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో, గోదావరిఖని పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపాన ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 103వ జయంతోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు, దశాబ్దాల కాలంగా భారతీయ జనతా పార్టీలో పనిచేస్తున్న తనను భారత ప్రధాని నరేంద్ర మోడీ గుర్తించి జాతీయస్థాయిలో ఎస్సీ కమిషన్ సభ్యులుగా సిఫార్సు చేస్తూ రాష్ట్రపతి ద్వారా కమిషన్ సభ్యులుగా నియమితులు చేయించడం జరిగిందన్నారు, దళితులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు కృషి చేయాలన్నారు, దళిత వర్గాలకు ఏ కష్టం వచ్చినా తను అందుబాటులో ఉంటా అన్నారు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్,





## తాటి చెట్టుపై నుండి పడి వ్యక్తి మృతి

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 14, (జనంసాక్షి):**
ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్ గ్రామంలో తాటి ముంజల కోసం వెళ్లిన బీమరి దేవయ్య ప్రమాదవశాత్తు ఆదివారం కాలుజారి కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం బీమరి దేవయ్య అనే వ్యక్తి తాటి ముంజల కోసం తాటి చెట్టు ఎక్కాడు. ముంజలు కోస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. మృతునికి భార్య సుమలత, కుమారులు రాజు, బాబులు ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## 29,30 తేదీల్లో బాలల సాహిత్య సమ్మేళనం

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 14, (జనంసాక్షి):**
తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో మే 29, 30 తేదిల్లో హైదరాబాదులో బాల సాహిత్య సమ్మేళనం జరుగుతుందని మండల కేంద్రంలో ఆదివారం బాలల సాహిత్యవేత్త డాక్టర్ వాసరవేణి పర్శరాములు ఓ ప్రకటనలో తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన పాఠశాల విద్యార్థులు, తెలుగు ఉపాధ్యాయులు, బాల సాహితీవేత్తలు, బాలల కోసం రచనలు చేస్తున్న వారు పాల్గొంటారని పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.చెన్నయ్యలు తెలిపారని పర్శరాములు అన్నారు. పాఠశాల స్థాయిలో తెలుగు భాషావికాసం, బడి పిల్లల్లో రచనాభిరుచి పెంపొందించడం, పత్రికల్లో బాలల రచనలకు ప్రచురణావకాశాలు, కథలు చెప్పడంలో మెలకువలు, సంగీతం, నృత్యం, నాటకం, చిత్రలేఖనం, శిల్పం వంటి లలిత కళల పైన ప్రాథమిక అవగాహన మొదలైన సదస్సులు, గోష్టులు బాలల వికాసంకోసం జరుగుతాయని అన్నారు. ప్రతినిధులుగా పాల్గొన దలిచేవారు ఈ నెల 30వ తేదిలోగా 9603727234 వాట్సాప్ నెంబర్కు వివరాలు పంపి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. శాంతా వసంతా ట్రస్టు వ్యవస్థాపకులు పద్మభూషణ్, డాక్టర్ కే.ఐ వరప్రసాదరెడ్డి మాతృమూర్తి శాంతమ్మ సంస్మర ణార్థం గత కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రమాల నిర్వహణకు ఆర్థిక సౌజన్యం అందిస్తున్నారని శివారెడ్డి, చెన్నయ్య వివరించారని బాలసాహితీవేత్త డా.వాసరవేణి పర్శరాములు తెలిపారు.

## క్షత్రియ యువజన సమాజ్ అధ్యక్షునిగా సంతోష్ ఎన్నిక

**ఆర్మూర్(జనంసాక్షి):**
ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ యువజన సమాజ్ ఎన్నికలలో అధ్యక్షునిగా సాత్ పుతే సంతోష్, కార్యదర్శిగా దుమాని నీరజ్ లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి సాత్ పుతే తులసి దాస్ ప్రకటించారు.ఆర్మూర్ లోని చిన్న బజార్ లో గల క్షత్రియ సమాజ్ పాఠశాలలో ఆదివారం యువజన సమాజ్ అధ్యక్ష కార్యదర్శులకు ఎన్నికలు నిర్వహించారు.అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన సంతోష్, నీరజ్ లను క్షత్రియ సమాజ్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కాందేశ్ శ్రీనివాస్, క్షత్రియ సమాజ్ అధ్యక్ష కార్యదర్శులు హజారి మదన్ మోహన్, బారడ్ గంగామోహన్ లు పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. యువజన సమాజ్ ఎన్నికలను ఎన్నికల అధికారి సాత్ పుతె తులసి దాస్ ఆధ్వర్యంలో ప్రశాంతంగా నిర్వహించారు. ఈ ఎన్నికలలో డిప్యూటీ ఎన్నికల అధికారి ధమాంకర్ రవీందర్, ఎన్నికల పరిశీలకులు కర్తన్ హరినారాయణ, న్యాయ సలహాదారులు దోండి జగదీశ్వర్ వర్మ, సహాయ ఎన్నికల అధికారులు భోబిడే శ్రీనివాస్, దొండి రవీందర్,దొండి విశ్వనాథ్, వైద్య గణేష్, ఎన్నికల సలహాదారులు కర్తన్ మధుసూదన్, బొచ్కర్ దత్తాద్రి, సాత్ పుతె శ్రీనివాస్, యువజన సమాజ్ మాజీ అధ్యక్ష కార్యదర్శులు జీవి ప్రశాంత్, విశ్వనాథ్ శ్రీను రాజేష్, కర్తన్ భూషణ్, క్షత్రియ సమాజ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ను అడుగడుగునా అవమానించింది కాంగ్రెస్సే..

పండిట్ దీన్ దయాళ్ ఆలోచనా విధానాన్ని బలపర్చిన వ్యక్తి అంబేద్కర్ అనే విషయం మీలో ఎంత మందికి తెలుసు? ఆయన దేశ విభజనను వ్యతిరేకించారు. జమ్మూకాశ్మీర్ కు స్వయం ప్రతిపత్తిని కల్పించడాన్ని వ్యతిరేకించారు. కంట్లో నలుసులా మారాడనే అక్కసుతోనే కాంగ్రెస్ పార్టీ నేతలు ఆనాడు అంబేద్కర్ ను ఓడించారు. కానీ అంబేద్కర్ ఆశయాలు, శ్యామాప్రసాద్ ముఖర్జీ ఆకాంక్షలు, పండిట్ దీన్ దయాళ్ అంత్యోదయ సిద్ధాంతాల్లో అమల్లో భాగంగానే ఈ దేశంలో 80 కోట్ల మంది పేదలకు మోదీ ఉచితంగా బియ్యం అందిస్తున్నారు. దేశాన్ని ఆర్థిక ప్రగతిలో 5వ స్థానానికి తీసుకొచ్చి 25 కోట్ల మంది ప్రజలకు పేదరికం నుండి విముక్తి కల్పించారు. 4 కోట్ల మంది పేదలకు ఇండ్లు కట్టించారు. 11 కోట్ల మంది మహిళలకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్లను ఉచితంగా అందించడమే కాకుండా వారందరికీ 350 రూపాయలకుపైగా గ్యాస్ సబ్సిడీ అందిస్తున్నారు. బ్యాంకు ముఖమే చూడని పేదలకు ఉచితంగా బ్యాంకు ఖాతాలను తెరిపించడమే కాకుండా దాదాపు రూ.30 లక్షల కోట్ల నగదును వివిధ సంక్షేమ పథకాల రూపంలో దళారుల ప్రమేయం లేకుండా నేరుగా పేదల ఖాతాల్లోనే డబ్బును జమ చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు అంబేద్కర్ అంటే ఆయన జయంతి, వర్ధంతి రోజున దండేసి దండం పెట్టి ఎన్నికలప్పుడు ఓట్ల కోసం వాడుకోవడమే తెలుసు. ఆయన రాసిన రాజ్యాంగాన్ని గౌరవించడం తెలియదని భారత రత్న ఇవ్వడం తెలియదన్నారు.






# ఊరూరా అంబేడ్కర్ జయంతి వేడుకలు





**జమ్మికుంటలో**

అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజకుమార్, వార్డు అధ్యక్షులు ఆకుల నారాయణ, మంద రాజేష్, కాటిపల్లి మధుసూదన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్రగడ నవీన్ ,సదానందం మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పట్టణ మాజీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న ఆధ్వర్యంలో నివాళులర్పించారు.పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న తో పాటు కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి మాజీ అధ్యక్షులు మొలుగూరి సదయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యం.డి.సలీం,యెగ్గని శ్రీనివాస్,చిన్నింటి నాగేంద్ర, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**శంకరపట్నంలో..**

అంబేద్కర్ జయంతి వేడుకలను కరీంనగర్ జిల్లా, మానకొండూరు నియోజకవర్గనీ ,శంకరపట్నం మండలంలో అన్ని గ్రామాల్లో విగ్రహాలకు పూలమాలలు , చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు

**మల్లాపూర్‌లో..**

మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సిం గరావు విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారుకిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి, మల్లాపూర్ మండల అధ్యక్షులు పుండ్రా శ్రీనివాస్ రెడ్డి మరియు మల్లాపూర్ స్థానిక నాయకులు మరియు అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

**ఇబ్రహింపట్నంలో..**

ఎర్దండిలో అంబేద్కర్ యువజన సంఘం, యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘ మండల అధ్యక్షులు బట్టు రాజశేఖర్, యూత్ అధ్యక్షులు అడ్వకేట్ నీరటి రమణ, ఉపాధ్యక్షులు దిలీప్, క్యాషియర్ ఆదర్శ్ , గ్రామ శాఖ అధ్యక్షులు భీమరవి, రాజకుమార్, రాజశేఖర్ శేఖర్, సుభాష్, శేఖర్,రతన్ రమేష్ పాల్గొన్నారు.

**మంథనిలో**

అంబేద్కర్ జయంతి సందర్భంగా మంథని, కమాన్ పూర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. పాలకుర్తి మండలం కన్నాలలో జయంతి వేడుకలను జిల్లా జాయింట్ సెక్రెటరీ మహమ్మద్ గౌసియా బేగం ఆధ్వరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసీసీ ప్రధాన కార్యదర్శి, కేశోరం కాంట్రాక్టు యూనియన్ అధ్యక్షులు సూర సమ్మయ్య హాజరయ్యారు రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు, తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య అధ్వర్వంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు.

**ముత్తారంలో..**

మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు మండల మాజీ జెడ్పిటిసిలు చొప్పరి సదానందం నాగిని జగన్మోహన్రావు ముత్తారం మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాధం శ్రీనివాస్,ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు ఎడవేన సంపత్,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బోడ రత్నాకర్, పారుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బోడ బాపు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చొప్పరి సంపత్,పీక శంకర్, తూటి రఫీ,ఎడవేన రాజయ్య,అంబటి చంద్రమౌళి,ఇనుముల ప్రదీప్, సోతుకు రాజేందర్, శ్రీపాద కౌశిక్,చొప్పరి సాయి,తదితరులు పాల్గొన్నారు..

**వేములవాడలో**

మున్సిపల్ పరిధిలోని అయ్యోరుపల్లి గ్రామంలో అంబేద్కర్ వజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు జయంతి పురస్కరించుకుని క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. టోర్నమెంట్ స్పాన్సర్ గా శ్రీ సిద్ది వినాయక డెవలపర్స్ వొల్లెం నాగరాజు క్రీడాకారులకు జెర్సీలు అందజేశారు గెలుపొందిన క్రీడాకారులకు ట్రోఫీలను అందజేశారు అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శాత్రాజుపల్లిలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థం మాధవి నివాళులు అర్పించారు. కౌన్సిలర్ లు జయ సలీం,సిరిగిరి చందు, జోగిని శంకర్,గోలి మహేష్, ఫ్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంఘ స్వామి యాదవ్,సీనియర్ న్యాయవాది చెర్ల ఆనంద్ కుమార్, ప్రధానోపాధ్యాయులు లక్ష్మి నారాయణ,గుడిసె మనోజ్ కుమార్, నల్ల సతీష్ రెడ్డి మేకల శ్రీను,గుడిసె పవన్ గుడిసె అనిల్,గుడిసె ప్రవీణ్ గుడిసె ప్రభాకర్,అన్ని కుల సంఘాల అధ్యక్షులు, యువజన సంఘాల అధ్యక్షులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళా సంఘాల నాయకురాలు, తదితర నాయకులు, సభ్యులు పాల్గొన్నారు. అనంతరం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.

**ఎడపల్లిలో..**

ఎంఎస్పీ మాజీ జిల్లా కోఆర్డినేటర్ సురేష్ మహాజన్ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఎడపల్లి మండల కేంద్రంలో ఆదివారం దళిత షేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు

**బిచ్కుందలో..**

మద్నూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు విగ్రహానికి గజమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సుధీర్ చోప్రా, బండివార్ విజయ్ కుమార్, ప్రజ్ఞ కుమార్, హన్మంత్ యాదవ్, దరాస్వార్ సాయిలు, తుకారాం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**ఎల్లారెడ్డిపేటలో..**

మండల వ్యాప్తంగా వివిధ సంఘాల, పలు పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు ఆదివారం జరిగాయి. మండల కేంద్రంలో మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు అంతేర్పుల ఎల్లయ్య, మాల సంక్షేమ సంఘం ప్రతినిధి గడ్డం జితేందర్, అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. జడ్పిటీసి చీటి లక్ష్మణ్‌రావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఎంపిటిసి ఎలగందుల అనసూయ, అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు ఎరుపుల దేవయ్య, ఎలగందుల దేవయ్య, బాయికాడి రాంచంద్రం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బండారి బాల్‌రెడ్డి, నంది కిషన్, మెగి నర్సయ్య, బిఎస్పీ జిల్లా అధ్యక్షులు వరదవెల్లి స్వామి గౌడ్, బీజేపి నాయకులు సందుపట్ల లక్ష్మారెడ్డిలు పాల్గొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**గోదవరిఖనిలో**

అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నగర మేయర్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు,అంబేద్కర్ భవన నిర్మాణ సంఘ కమిటీ సభ్యులతోపాటు అధిక సంఖ్యలో దళిత బహుజనులు పాల్గొన్నారు.రామగుండం ఏరియా-1 యస్సి, యస్టి ఉద్యోగుల వేల్ఫేర్ అసోషియోషన్ ఆధ్వర్యంలో ఆర్.జి.1 ఇంచార్జ్ జియం బానోతు సైదులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారుయస్.ఒ.టు జియం రాంమోహన్, ఏజియం పర్సనల్ సి.హెచ్ లక్ష్మినారాయణ, ఏఐటియుసి సెంట్రల్ సెక్రటరి కే.స్వామి, సిఎంఒఏఐ ప్రసిడెంట్ కోలా మల్లేష్, యస్.సి లైజన్ ఆఫీసర్ దొంత వెంకటేశ్వర్లు, యస్.టి లైజన్ ఆఫీసర్ కారం పద్మ, యస్.సి. అండ్ యస్.టి. ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోషి యోషన్ ఉపాధ్యాక్షులు ఈర్ల రాజేష్, యస్సీ అండ్ యస్టి అసోసియేషన్ సెంట్రల్ ఉపాధ్యాక్షులు జనగామ నర్సయ్య, యస్.టి. వేల్ఫేర్ జనరల్ సెక్రటరి శ్రీనివాస్ నాయక్, గుగులోతు తిరుపతి, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, ఇతర అధికారులు ఏరియా ఇంజనీరు రామ్మూర్తి, నాగేశ్వర్ రావు,శివ నారాయణ, జితేందర్ సింగ్, వర ప్రసాద్, చిలుక శ్రీనివాసు, రాజం, డా.కిరణ్ రాజ్ కుమార్, బాలసుబ్రహ్మణ్యం, వీరారెడ్డి, సీనియర్ పి.ఓ బంగారు సారంగపాణి, హనుమంతరావు, యస్.సి యస్.టి సంఘాల నాయకులు లింగ మూర్తి, రాం చందర్, గడ్డం శంకర్, రాజశేఖర్, కృష్ణ, రాములు, సంఖ్యలో పాల్గొన్నారు. ఎన్టీపీసీ రామగుండం అండ్ తెలంగాణ ప్రాజెక్టులో ఈ.డీ. కేదార్ రంజన్‌పాండునివాళులర్పించారు












## లక్కారంలో రాజ్యాంగ నిర్మాత జయంతి వేడుకలు



**ముత్తారం (జనంసాక్షి)**రాజ్యాంగ నిర్మాత విశ్వ విజ్ఞాని భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆదివారం రోజున ముత్తారం మండలం లక్కారం గ్రామంలో యూత్ అధ్వర్యంలో అంబేద్కర్ 133వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి డాక్టర్ అని అన్నారు.అంబేద్కర్ ఆశయంలో భాగంగా సమాజంలో అందరూ సమానంగా బ్రతకాలి అని ఆరాటపడి రాజ్యాంగ నిర్మాత అయ్యారని అయన ఆలోచనలను అందరికీ స్ఫూర్తి దయకంగాతీసుకోవాలని తెలిపారు. కులం మతం బేధాలు పోవాలని అంబేద్కర్ ఆరటపడేవారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసిపేట కుమార్, సంకే రాజ్ కుమార్, కాసిపేట మోహన్, తోకల వినోద్ ,బూడిద సంజీవ్, మతాంగి అక్షిత్, అగ్గిమల్ల. కుమార్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు



**ముస్తాబాద్ ఏప్రిల్ 14 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో ప్రపంచ మేధావి,భారత రాజ్యాంగ నిర్మాత మరియు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలను ఆటపాటలతో ఘనంగా నిర్వహించడం జరిగి ంది. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, అంబేద్కర్ సంఘ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి తదానంతరం స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల జెడ్పిటిసి గుండం నర్సయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కనిమేని చక్రిధర్ రెడ్డి, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు జోగెల్లి నాగరాజు,మాజీ సర్పంచ్ కాశోల్లా పద్మ- దుర్గాప్రసాద్,BSP రాష్ట్ర నాయకులు అంకని భాను,వివిధ పార్టీ నాయకులు జవ్వాజి బాలకృష్ణ గౌడ్,కర్రోళ్ల దేవయ్య, అంకని రంజిత్,కాసొల్లా సాయిప్రసాద్,మచ్చ చంద్రయ్య,కర్రోళ్ల బాలయ్య,జెల్ల భూమయ్య, నగునూరి దుర్గప్రసాద్,నగునూరి చందు,అంకని ఎల్లం,కాసొల్లా రామస్వామి,జెల్ల ఎల్లం, కర్రోళ్ల నవీన్,కర్రోళ్ల అజయ్,అంకని అశోక్, బోడెల్లి మైసయ్య,లింగం పెల్లి ఎల్లయ్య,బద్దయ్య, బాలకృష్ణ,చింతకింది మల్లేష్,రొడ్డ దేవదాస్, అంబేద్కర్ సంఘ నాయకులు మరియు యూత్ సభ్యులు సాయి, చరణ్,వినయ్ తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి

### బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి



**ముత్తారం (జనంసాక్షి )**భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని ఆయన అందించిన ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని ముత్తారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడుపోతిపెద్ది కిషన్ రెడ్డి అన్నారు.ఆదివారం రోజున ముత్తారం మండలం ఓడేడ్ గ్రామం లోని గ్రామపంచాయతీ కార్యాలయం పరిధిలో అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండడానికి రాజ్యాంగ రూపకల్పన చేసి సమాన హక్కులను అందించిన మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. అలాంటి మహనీయుని స్మరించుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం పాటుపడదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నరేడ్ల రమేష్ నాయకులు పూదరి మహేందర్, ఎర్రబెల్లి పాపారావు,శేరు స్వామి,ఇందారపు లక్ష్మి, దాసరి రవీందర్, దాసరి దామోదర్, అనంతుల రవీందర్,శ్రీపతి జగన్, దేవేందర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

# పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను ఓడించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి




**జమ్మికుంట, ఏప్రిల్ 14 ( జనం సాక్షి):**కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు తాకట్టు పెడుతున్నదని బిజెపి అభ్యర్థులను పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం రోజున స్థానిక పార్టీ కార్యాలయంలో వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీ రైతు వ్యతిరేక 3 నల్ల చట్టాలు తెచ్చి 700 మంది రైతులను పొట్టన పెట్టుకున్న విషయాన్ని రైతులు ఇంకా మర్చిపోలేదని, ఎన్నికలకు ముందు రైతులకు అనేక హామీలు ఇచ్చిందని స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేస్తామని ప్రకటించి నేటికీ అమలు చేయడం లేదన్నారు. మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పిస్తామని లిఖితపూర్వక హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని అన్నారు.నిరుద్యోగులకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బిజెపి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.దేశంలో పెద్ద ఎత్తున పేదలు ఆకలికి అలమటిస్తున్నారని వారి సమస్యలు పరిష్కరించకుండా కేంద్రం నిర్లక్ష్యం వహిస్తుందని దుయ్యబట్టారు. బిజెపి మోసపు ఉపన్యాసాలను జిల్లా ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ ఆస్తులు అన్ని అంబానీ, అదా ని లాంటి కార్పొరేట్ కుబేరులకు కట్టబెడుతున్నారని అన్నారు. ప్రభుత్వ అత్యున్నత సంస్థలను తమ జేబు సంస్థలుగా వాడుకుంటుందని, ఈ డి, సి బి ఐ, ఐటీ లాంటి సంస్థలను ప్రతిపక్ష రాజకీయ పార్టీలపై,వ్యక్తులపై దాడులకు ఉపయోగించుకుంటుందని దుయ్యబట్టారు.తమ మాట వినని తమకు లొంగని నాయకులను, పార్టీలను బెదిరింపులకు గురి చేస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలంటే రాబోయే ఎన్నికల్లో బిజెపిని తప్పక ఓడించాల్సిందేనన్నారు. ఐదు సంవత్సరాల పాటు కరీంనగర్ ఎంపీగా ఉన్న బండి సంజయ్ ప్రజలను ప్రజా సమస్యలను ఏమాత్రం పట్టించు కోలేదని అతనిని పార్లమెంటు ఎన్నికలలో ఓడించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్, వెల్మారెడ్డి రాజిరెడ్డి, నాయకులు బాసర సంపత్ రావు, గుండేటి వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## మానాలకు సాగునీరు అందేలా కృషి చేస్తా మానాల మోహన్ రెడ్డి



**రుద్రంగి ఏప్రిల్ 14 (జనం సాక్షి)**రుద్రంగి మండలం మానాల గ్రామంలో రాష్ట్ర సహకార యూనియన్ కార్పొరేషన్ చైర్మన్ గా నామినేట్ అయిన తర్వాత తొలిసారిగా తన సొంత గ్రామం మానాలకు ఆయనను ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు తూమ్ జలపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని తాండ గ్రామాల కాంగ్రెస్ నాయకులు అన్ని కుల సంఘ నాయకు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామానికి చేరుకొని ముందుగా అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ...సీఎం రేవంత్ రెడ్డి సహకారం తో మానాలను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తానాని ,రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన కొనసాగుతుందని ప్రతి ఇంటికి సంక్షేమ అభివృద్ధి పథకాలు అందుతున్నాయని రానున్న పార్లమెంటు ఎలక్షన్ లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు .మానాలకు సాగునీరు అందేలా కృషి చేస్తానని రెండు మూడు రోజుల క్రితం వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ వైపు ఆది శ్రీనివాస్ తో కలిసి రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి రుద్రంగి మండలం తో పాటు మానాలకు సాగునీరు అందించేలా ప్రణాళికలు చేపట్టాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు త్వరలోనే మానాల సమగ్ర అభివృద్ధికి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డిని గ్రామానికి తీసుకువస్తానని ప్రజలకు తెలిపారు.అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన ఆలయ కమిటీని శాలువాతో సన్మానించారు. మండల అధ్యక్షుడు తూము జలపతి మాట్లాడుతూ ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ అ ల్లూరి మానస తిరుపతి, నాయకులు జక్కు మోహన్,పిసరి తుకారం, గగులోతు శ్యాంసుందర్,నారాయణ గౌడ్ జక్కు వంశీ, చంద రాజేశం ,రాజేందర్ గుప్తా,రవీందర్ రెడ్డి, తిరుపతి నాయక్, మల్లేష్,గణేష్ నాయక్, వెంకట్ లాల్ నాయక్,తిరుపతి నాయక్, రమేష్ నాయక్, ధూపా నాయక్, రాందాస్ నాయక్, మదన్ నాయక్, బాలు నాయక్, గజ్జంలాల్ నాయక్, ఆర్య నాయక్, రమేష్ నాయక్, రాజు నాయక్, గంగాధర్ నాయక్, రవి నాయక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకల్లో కటకంలోకేష్



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 14 (జనం సాక్షి)** : రాజ్యాంగ నిరామ్రత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జ యంతి పురస్క రించుకొని కరీంనగర్ లోని కోర్టు చౌరస్తాలో జరిగిన జయంతి వేడు కల్లో బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ కట కం లోకేష్ పాల్గొని ఆ మహనీయునికి ఘ న నివాళులు అర్పించారు. ఈ సంద ర్భ ంగా కటకం లోకేష్ మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాలు, మహిళల సాధి కారతకు పాటుపడిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి దార్శని కతతో రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కట్టుబడి ఉండాల న్నారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే దేశానికి దారి చూపుతుందన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన , ఆలోచన విధానాలు, స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా యువ మోర్చా నాయకులు సింగిరాల రామరాజు , బిజెపి నాయకులు నాగసముద్రం ప్రవీణ్ కుమార్, సోషల్ మీడియా పార్లమెంట్ కన్వీనర్ ఉప్పరపెల్లి శ్రీనివాస్, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గుండారపు సంపత్, ఈస పెల్లి మహేష్ , కొలిపాక అరవింద్, భరత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆర్యవైశ్య మండల అధ్యక్షునిగా ఏకగ్రీవం రామిడి శ్రీనివాస్



**వీణవంకఏప్రిల్ 14( జనం సాక్షి)** వీణవంక మండల ఆర్యవైశ్య నూతన కార్యవర్గ సభ్యులను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు. జిల్లా అధ్యక్షులు తదితర కమిటీ సభ్యులు సమావేశానికి హాజరై .నూతన కార్యవర్గ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు. ఆది వారం మండల కేంద్రంలోని స్థానిక శిశు మందిర్ ఆవరణలో నూతన ఆర్యవైశ్య మహాసభల మండల అధ్యక్షులుగా రామిడి శ్రీనివాస్. గౌరవ అధ్యక్షులుగా శివ రాములు.పాపన్న. కోటేశ్వర్. ప్రధాన కార్యదర్శి అల్లెంకి రమేష్.కోశాధికారి కాసనగోట్టు కరు ణాకర్. మం డల ఉపాధ్యక్షులుగా పల్లెర్ల కిరణ్.చిట్టిమల్ల హరిబాబు .సహాయ కార్యదర్శులుగా నూక రమేష్.తాటిపల్లి శ్రీనివాస్.ముఖ్య సలహా దారులు అయిత రాంబాబు.అల్లంకి సాంబమూర్తి.అల్లంకి నాగ భూషణం.పున్నం చందర్. కాసనగొట్టు శేఖర్ .తణుకు సందీప్ కుమార్.నగునూరి శ్రీనివాస్ .కాసనగోట్టు వెంకటరమణ ల ను మండల కమిటీలను ఏసగ్రీవంగా ఎన్నుకున్నారు .ఆర్యవై శ్య మహాసభల రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్న కృష్ణ మాట్లాడుతూ...రాష్ట్రంలోని నూతనంగా వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు జరిగిందని రాష్ట్రంలోని పేద ఆర్యవైశ్య సంక్షేమానికి.వారి పిల్లల విద్యాభివృద్ధికి.సహా సహకారాలు అంది స్తామని. వీణవంకలో మండలంలో నాలుగవ సారి ఏకగ్రీవంగా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం, వీణవంక మండల ఆర్యవైశ్య సంఘం రాష్ట్రానికే ఆదర్శంగా మారిందన్నారు. అనం తరం నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు రామిడి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆర్యవైశ్య మహాసభల మండల అధ్యక్షుడిగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఆర్యవైశ్య కుటుంబ సభ్యులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ వీణవంక మండల ఆర్యవైశ్యుల సంక్షేమానికి ఎల్లప్పుడు నా వంతు కృషి చేస్తానని ఆర్య సంఘ భవనానికి నిర్మాణానికి సహా సహకారాలు అందిస్తా నన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్న కృష్ణ , జిల్లా అధ్యక్షులు చందా రాజు. మాజీ జిల్లా అధ్యక్షులు రాజన్న .శ్రీనివాస్ ఇతర కమిటీ సభ్యులు.మండల ఆర్యవైశ్యలు కుటుంబ సభ్యులు సమేతంగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో కొప్పుల ఈశ్వర్ ను గెలిపించుకోవాలి

## దళిత సంఘల నాయకుల పిలుపు




**మంథని, (జనంసాక్షి) :** రాబోయే ఎన్నికల్లో పెద్దపెల్లి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న కొప్పుల ఈశ్వర్ నే ఎంపీగా గెలిపించుకోవాలని ఎస్సీ ఎస్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీనియర్ దళిత నాయకులు బూడిద రాజయ్య, అంబేద్కర్ యువజన సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు మంతిని లక్ష్మణ్ కోరారు. ఆదివారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. స్వతంత్రం వచ్చినప్పటి నుండి పెద్దపెల్లి పార్లమెంట్ గా ఏర్పడ నుంచి ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులే పరిపాలించడం జరుగుతుందని గతంలో గడ్డం వెంకట్ స్వామి పరిపాలించారు.. తర్వాత వివేక్ పరిపాలించారన్నారు. కొప్పుల ఈశ్వర్ తెలంగాణ ఉద్యమంలో ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణ ఉద్యమ సమయంలో కేసిఆర్ కి కుడి భుజంల ఉండి ఉద్యమంలో పాల్గొనడం జరిగిందని, తెలంగాణ సాధించిన అనంతరం ఎమ్మెల్యేగా గెలిచి, తన మంత్రిగా పదవి కాలంలో ఉన్నప్పుడు ఎస్సీ సంక్షేమ శాఖలో అనేక గురుకులాలను నిర్మాణం చేసి ఎంతోమంది పేద విద్యార్థులకు ఉన్నతమైన చదువులను అందించడం జరిగిందని, అలాంటి వ్యక్తికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు ఆకపాక సంపత్, సీనియర్ దళిత నాయకులు వేల్పుల గట్టయ్య, ముత్యాల లింగయ్య, గువ్వల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

## మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సుంకరి విజయకుమార్



**కమ్మర్పల్లి ఏప్రిల్14(జనంసాక్షి)** ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయ ంతి ఆదివారం రోజున మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహి ంచ డం జరిగిందని మండల అంబేద్కర్ యు వజన సంఘం అధ్యక్షులు సుంకరి విజ య్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్మర్పల్లి ఎంపీడీవో రాజా శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శాంతి కుమార్, అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు పాలేపు నర్సయ్య, న్యూ డెమోక్రసీ నాయకులు సారా సురేష్,కన్వీనర్ నిమ్మ రాజేంద్రప్రసాద్ ఎంపిటిసి మైలారం సుధాకర్,చిన్న గంగారం, అంబేద్కర్ సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మద్యం తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్న కేశవపట్నం పోలీసులు



**శంకరపట్నం, ఏప్రిల్ 14 (జనం సాక్షి):** అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు కేశవపట్నం ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి ఆదివారం తెలిపారు ఈ సం దర్భంగా ఎస్సై లక్ష్మారెడ్డి పూర్తి వివరాలను వెల్లడిం చారు. కేశవపట్నం పోలీస్ స్టేషన్ పరిధి లోని మొలంగూర్ గ్రామంలో గల మద్యము దుకాణం నుండి మద్యం తీసుకు వెళుతున్న కన్నాపూర్ గ్రామానికి చెందిన పోలు శ్రీకాంత్ అనే వ్యక్తి బెల్ట్ షాపు నిర్వహిస్తున్నాడని పోలీస్ విచారణలో తేలిందని, మద్యానికి సంబంధించిన ఎలాంటి పత్రాలు లేకపోవడంతో శ్రీకాంత్ పై కేసు నమోదు చేసి, మద్యం విలువ సుమారు 14 వేల రూపాయలు ఉంటుందని తెలి పారు. అక్రమ మద్యం విక్రయిస్తే చట్ట పరగా చర్యలు తప్పవని,ఎస్ఐ లక్ష్మారెడ్డి హెచ్చరించారు.

## మంగల్ పాడ్ గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఎడపల్లి, ఏప్రిల్ 14 ( జనంసాక్షి ) :** ఎడ పల్లి మండలం మంగళ్ పాడ్ గ్రామంలో ఆదివారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయ కుడు బుడ్డ పోశెట్టి ఆధ్వర్యంలో అం బేద్కర్ 133వ జయంతి వేడుకలను ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ, భారత రాజ్యాంగ రచన లో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని సమ స మాజ స్థాపనకు అంబేద్కర్ రాజ్యా ంగాన్ని రచించడం జరిగిందన్నారు. ఉంటు ందని బుడ్డ పోశెట్టి హెచ్చరించారు. అనం తరం అన్నదాన కార్యక్రమంను నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఎంపీ టీసీ వనజ నాగరాజు, గ్రామ కార్య దర్శి, దళిత సంఘం నాయ కులు మరి యు వడ్డె న్న, తదితరులు పాల్గొన్నారు.

# భారత దేశ రాజ్యాంగానికి దిశా నిర్దేశం చేసిన మహనీయుడు అంబేద్కర్



**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** మహాకవి పోతన కా లనీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్ర హం వద్ద 133వ జయంతి సభ సిం గరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ సంక్షే మ సంఘం ఆధ్వర్యం లో ఘన ంగా సభ నిర్వహించడం జరిగింది సభా ధ్యక్షులుగా ఆకు నూరు రాజ య్య అధ్యక్షతన డాక్ట ర్ అంబేద్కర్ విగ్ర హానికి పూలమాలలు ఏసి నీలి రం గు జెండా ఆవిష్కరించి సభా ప్రాంగణంలో కేక్ కట్ చేసి పోతన కాలనీ ప్రజలందరూ సమ క్షంలో పండగ వాతావరణాన్ని కల్పించగా ఈ సభలో ముఖ్య అతిథిగా వచ్చిన కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా జనరల్ సెక్రెటరీ చొప్పదండి దుర్గాప్రసాద్, ఆడకపురం చంద్రమౌళి, బైరం సదానందం బొచ్చు శంకర్ హరీష్, డిఎస్ సమ్మయ్య సంపత్, శీను నాయక్, శ్రీనివాస్, ఏఐటీయూసీ సివిల్ డిపార్ట్మెంట్ ఫిట్ సెక్రటరీ నాగుల శ్రీనివాస్ సంఘాల లక్ష్మణ్ పోతన కాలనీ ప్రజలంతా సభను విజయవంతం చేశారు సభలో ముఖ్య నాయకులు మాట్లాడరు.

కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు రేణికుంట శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన జయంతికు ముఖ్య అతిథిగా ప్రాజెక్టు అధికారి ఎన్. రాధ కృష్ణ హాజరై కేక్ కట్ చేసి పంపిణీ చేసి మాట్లాడారు. ఆర్జి 2 ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి డీజీఎం ధనుంజయ హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



# నిరసన దీక్షలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు



రుద్రంగి ఎప్రిల్ 14( జనం సాక్షి)గత 10 సంవత్సరాల కాలంలో బిజెపి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, తెలంగాణ రాష్ట్రానికి చేసిన అన్యాయాలు, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలు,విభజన చట్టంలో అమలు కానీ హామీల పైన కరీంనగర్ పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం తలపెట్టిన నిరసన దీక్షలోభాగంగా డిసిసి కార్యదర్శి చేలుకల తిరుపతి,తర్రె మనోహర్,,తర్రె లింగం, కట్కూరి దాసు,మ్యకల అంజయ్య తదితరులు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ కు నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



**కమాన్ పూర్ (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్వంలో ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైనాల రాజు మాట్లాడుతూ.. ఒక గొప్ప స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, సమాజంలో అన్ని వర్గాలకు సమానత్వం కోసం ఎంతగానో కృషి చేసిన మహెూన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రైతన్నలకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



కమాన్ పూర్, (జనంసాక్షి ) : రైతన్నల కన్నీటిని తుడ చేందుకే మంత్రి శ్రీధర్ బాబు ఎస్సారెస్పీ ఉన్నతా ధికారులు, జిల్లా కలెక్టర్ తో ప్రత్యేకంగా మాట్లాడించి గుండారంలో అడుగంటిన చెరువులోకి సాగునీరు వి డుదల చేయించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మం డ ల అధ్యక్షుడు వైనాల రాజు, గుండారం తాజా మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు లు అన్నారు. ఆదివారం గుం డారం రిజర్వాయర్ కు వస్తున్న ఎస్సారెస్పీ నీటిని స్థానిక రైతులతో కలిసి పరిశీలించారు. పూటకో రంగు చోక్కలు మార్చే ఊసరవెల్లి లాంటి నాయకులు రైతులను ఏ మార్చే ప్రయత్నం చేస్తున్నారు.. కానీ ఈ ప్రాంత రైతాంగం కోసం అహర్నిశలు పనిచేసేది దుద్దిళ్ల కుటుం బమేనని అన్నారు.

## జై భీమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**పెద్దపల్లి,ఏప్రిల్ 14(జనంసాక్షి) :** కాల్వ శ్రీరాంపూర్ మండలం వెన్నం పల్లిలో ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకొని జై భీమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈర్ల వినీత్,అజయ్, సురేష్, రాజు,కాసం శ్రీనివాస్ రెడ్డి, వెల్తురు జనార్ధన్, కలవేనా రమేష్, పనాస రమేష్ పులి జనార్ధన్ తదితరులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్134వ జయంతి విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**పెద్దపల్లి,ఏప్రిల్ 14(జనంసాక్షి) :** భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా పెద్దపల్లి బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి,ఎంపీపీ బండారి స్రవంతి-శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నజ్మీన్ సుల్తానా - మోబిన్,మండల పార్టీ అధ్యక్షులు మార్కు లక్ష్మణ్,మహిళా నాయకురాలు దాసరి ఉష, గౌరవ కౌన్సిలర్ లు పూదరి చంద్ర శేఖర్,రెవెల్లి స్వామి, కార్తీక్, నాంసాని సరేష్,వార్త శ్రీధర్,బెక్కం ప్రశాంత్, నాయకులు కాశిపాక వాసు, కుక్క కనక రాజు,దాసరి సతీష్,సలెంద్ర రాములు,తాళ్లపెల్లి మనోజ్ గౌడ్ ,పల్లె మధు,కొయ్యడ అరుణ్, నూనెటి కుమార్, సల్లు,అంజన్న, ధర్మల రవి, నరేష్, నదీమ్ ,అంబేద్కర్ సంఘాల నాయకులు , బీఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**పెద్దపల్లి,ఏప్రిల్ 14(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని మరియు పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామంలోని డా. బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ జయంతోత్సవ వేడుకలల్లో పాల్గొని అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి, జెండాను ఆవిష్కరించిన ఘనంగా సంబురాలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపిన పెద్దపల్లి శాసనసభ్యులు.చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ యావత్ భారత దేశంలో ప్రజలందరూ కలిసి ఘనంగా నిర్వహించుకునే ఏకైక పండగ అంబేద్కర్ జయంతి అని అన్నారు. అంబేద్కర్ జయంతోత్సవాలను ప్రతి మండలాలలో ప్రతి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అపర చాణక్యుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి బాబాసాహెబ్ అంబేద్కర్ తను చిన్ననాటి కాలంలో అనుభవించిన కష్టాలు ప్రజలకు భవిష్యత్తులో రాకూడదు అనే ఉద్దేశంతో చక్కగా చదివి భారత రాజ్యాంగ నిర్మాతగా ఎదగాడని, తాను రాసిన రాజ్యాంగం వల్లే ఇప్పుడు మనం రాజ్యాంగ ఫలాలను అనుభవిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో భూషవేని సురేష్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్స్ నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, తూముల సుభాష్ రావు, తాండూరి శ్రీమాన్, శ్రీకాంత్, అమ్రేష్ , అర్కుటి సంతోష్, రమేష్, పెగడ రమేష్, ఈర్ల స్వరూప, మూడుసు సాంబి రెడ్డి, గన్ననేని తిరుపతి రావు, బండారి సునీల్ గౌడ్, బొంకూరి నర్సయ్య, ఆస్లాం, జంపయ్య, బాలసాని సతీష్, విజయేందర్, చెవుల తిరుపతి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ సంఘం నాయకులు, అభిమానులు మరియు తదితరులు ఉన్నారు.

### అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న "నల్ల మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి,ఏప్రిల్ 14(జనంసాక్షి) :** పెద్దపల్లి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో జరిగిన భారతరత్న డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకల సందర్భంగా ఉత్సవ కమిటీల ఆహ్వానం మేరకు హాజరై పూలమాల వేసి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి వారితో పాటు స్థానిక నాయకులు, యువకులు, పాల్గొన్నారు.



## నారాయణపూర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**సుల్తానాబాద్,ఏప్రిల్ 14(జనంసాక్షి) :** భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న గ్రహీత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహిండం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ అన్నమనేని మాధవరావు ఆకుల రాజయ్య మాజీ ఎంపీటీసీ పొన్నం చంద్రమౌళి ముఖేష్ నాగేష్ గాలి పెల్లి రాజమల్లు కల్లెపెల్లి శంకర్ రమేష్ శ్రవణ్ అనిల్ దేవేందర్ మహేష్ దుర్గరాజ్ అరవింద్ వినోద్ సాయి రవి పృథ్వీరాజ్ రవి సాయి మనోజ్ రాజేందర్ స్వామి వీరయ్య రవీందర్ రాజమల్లు తోపాటు కాలనీ పెద్దలు యువకులు పలువురు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు ఘన నివాళి



**బోధన్, ఏప్రిల్ 14 ( జనంసాక్షి ) :** బోన్ పట్టణంలో ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ 133వ జన్మదిన వేడుకలను దళిత సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించారు. నివాళులర్పించారు. ఆయన తోపాటు బిజెపి బోధన్ అసెంబ్లీ కన్వీనర్ కూరెళ్ళ శ్రీధర్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**సుల్తానాబాద్,ఏప్రిల్ 14(జనంసాక్షి) :** మండలంలోని తొగర్రాయి గ్రామంలో ఆదివారం బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు ఎద్దుల శంకర్, క్యా దాసి రమేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా బాబాసాహ బిఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావిగా పేరు ప్రఖ్యాతులు సంపాదించారని కొనియాడారు. అంటరానితనాన్ని నిర్మూలించడంతోపాటు దళితులు రాజకీయ రంగంలో ఎదిగేందుకు రిజర్వేషన్లు ప్రకటించిన మహోన్నత వ్యక్తి బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అలాంటి మహనీయుని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ నాయకు బొడ్డు నగేష క్యాదసి రాజు నిర్మల కుమారస్వామి ఎదుల్ల ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలుక సతీష్ అనిల్ లక్ష్మీనారాయణ నాగరాజు సంపత్ సంతోష్ ప్రేమ్ కవిత ఎల్లమ్మ రమేష్ వెంకటేష్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంస్కరణలకు ఆద్యుడు అంబేద్కర్

### చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు



**సుల్తానాబాద్,ఏప్రిల్ 14(జనం సాక్షి):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుదని అని సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు కొనియాడారు ఆదివారం అంబేద్కర్ జయంతి వేడుకలను మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఇట్టి కార్యక్రమంలో కౌన్సిలర్లు పసిడ్ల మమత సంపత్, చింతల సునీత రాజు,రేవల్లి తిరుపతి గుర్రాల శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.

### రాముని పల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**సుల్తానాబాద్,ఏప్రిల్ 14(జనం సాక్షి):** మండలంలోని రాముని పల్లి గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీ స సత్యనారా యణ శనిగరం రాము తదితరులు పాల్గొన్నారు.

## కల్లుర్కిలో అఖండ శివనామ సప్తహా

### వత్సల శివశంకర్ ఆధ్వర్యంలో అన్నదానం




**బోధన్, ఏప్రిల్ 14 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో ఆదివారం అఖండ శివనామ సప్తహ ప్రారంభించారు. ఈ మేరకు గ్రామ శివారులోని సోమనాథ శివాలయంలో సప్తహను ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ వత్సల శివశంకర్ ల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అఖండ శివనామ సప్తహ నేటి నుండి ప్రారంభమై ఈనెల 21వ తేదీ వరకు కొనసాగుతుందని నిర్వాహకులు స్పష్టం చేశారు. అఖండ శివనామ సప్తహలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వాతి తాయి ఆలపించిన భక్తి గీతాలను ఎంతో శ్రద్ధగా విన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కరెంటు హన్మంత్ రావ్, దత్తు పటేల్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు బంటు గంగాధర్, ఉల్లే సాయి లు, లచ్చప్ప, మాజీ సర్పంచ్ ప్రకాష్ పటేల్, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో కో ఆప్షన్ మెంబర్ చేరిక

**కమ్మర్పల్లి ఏప్రిల్14(జనంసాక్షి)** కమ్మర్పల్లి మండల కో ఆప్షన్ మెంబర్ పాషా ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపుకై ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని సూచించారు. కో ఆప్షన్ మెంబర్ పాషా మరియు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

